22-09-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - పదవి యొక్క ఆధారము చదువుపై ఉంది, చదువుకుని మళ్ళీ చదివించాలి, వీధి-వీధిలోకీ వెళ్ళి తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి"

ప్రశ్న:- పిల్లలైన మీరు ఏ కోరిక నుండి అతీతముగా ఉంటూ సేవలో నిమగ్నమై ఉండాలి?

జవాబు:- మీరు దయార్ద్ర హృదయులైన పిల్లలు, మీరు ఎవ్వరి నుండీ ధనాన్ని తీసుకునే కోరికను ఉంచుకోకూడదు. ఈ కోరిక నుండి అతీతంగా ఉంటూ దానం చేసే సేవలో, ఇతరులను మీ సమానంగా తయారుచేయడంలో నిమగ్నమై ఉండాలి. ఎవరి భాగ్యములో ఉంటే వారు బీజాన్ని తప్పకుండా నాటుతారు అని బుద్ధిలో ఉండాలి. ఒకవేళ ఎవరైనా వాచా లేక కర్మణా సేవను చేయలేకపోతే ధనము ద్వారా కూడా సహయోగులుగా అవుతారు. పేద పిల్లలైతే పిడికెడు బియ్యాన్ని ఇచ్చి మహల్ ను తీసుకుంటారు.

పాట:- ప్రియతమా, వచ్చి కలుసుకో... (ప్రీతమ్ ఆన్ మిలో...)

ఓం శాంతి. ప్రేయసుల కొరకు ఒక్క పిలుపే చాలు. ఇప్పుడు ఈ విధంగా ఎవరు పిలిచారు మరియు ఎవరిని పిలిచారు? ఇది కేవలం పిల్లలైన మీకు మాత్రమే తెలుసు ఎందుకంటే మీరు తండ్రి ద్వారా తండ్రిని తెలుసుకున్నారు. తండ్రి కొడుకును ప్రత్యక్షము చేస్తారు, మళ్ళీ కొడుకు తండ్రిని ప్రత్యక్షము చేస్తాడు - ఇది నియమము. ఇప్పుడు ప్రేయసులందరూ ప్రియుడిని పిలుస్తారు. ఈ పాటను శ్రీకృష్ణుడి గురించి పాడడం జరిగింది. అందరికీ శ్రీకృష్ణుని పట్ల ప్రీతి అయితే ఉంది. శ్రీకృష్ణుని భక్తులు శ్రీకృష్ణుడే రాజయోగాన్ని నేర్పించారని భావిస్తారు. నిజానికి అందరికీ ప్రియతముడు ఒక్కరే. పతితులందరినీ పావనంగా తయారుచేసేవారు ఒక్కరే. ఆ నిరాకారుడినే తలచుకుంటారు, కానీ పరమపిత పరమాత్మ గురించి యథార్థ రీతిగా తెలియదు. నిరాకారుని యథార్థ అర్థం ఏమిటి? అనేది తెలియదు. తండ్రి అర్థం చేయించారు, నిజానికి రాముడు ఒక్కరే, ఓ ప్రభూ, ఓ ఈశ్వరా, ఓ గాడ్... అని ఒక్కరినే పిలుస్తారు. అంతేకానీ ఏ దైహికమైన మానవులను లేక దేవతలను పిలువరు. బుద్ధి నిరాకారుని వైపుకు వెళ్ళిపోతుంది. గాడ్ ఫాదర్ అందరికీ ఒక్కరే. మేము సోదరులము అని భావిస్తారు కూడా, కానీ ఆత్మల రూపంలో సోదరులుగా ఉన్నారు. వాస్తవానికి ప్రతి ఒక్కరూ తమ-తమ ధర్మానికి చెందినవారై ఉంటారు. తమ ధర్మములోని సోదరీ-సోదరులు కూడా కొట్లాడుకుంటూ ఉంటారు. ఎప్పుడైతే అందరూ దుఃఖితులుగా అవుతారో అప్పుడు తండ్రి అంటారు - నన్ను స్మృతి చేయండి, ఎందుకంటే సర్వుల పతిత-పావనుడను నేనే. ప్రియతముడైతే ప్రేయసులందరికీ ఒక్కరే. ప్రేయసి ప్రియుడిని తలచుకుంటుంది. ప్రేయసులు - ప్రియతమా వచ్చి కలుసుకో అని తలచుకుంటారు. హృదయం పిలుస్తోంది అంటూ ఆత్మ తలచుకుంటూ ఉంది. పిలిచేదైతే ఆత్మనే కదా, శరీరమైతే కాదు. జీవాత్మ జీవాత్మతో మాట్లాడుతుంది. ప్రపంచంలోని మనుష్యులు దేహాభిమానులుగా ఉన్న కారణంగా స్వయాన్ని శరీరముగా భావిస్తారు. జీవాత్మయే పిలుస్తుంది అని పిల్లలైన మీరు బాగా అర్థం చేసుకోవాలి. ఆత్మ ప్రేమిస్తుంది. శరీరము శరీరాన్ని ప్రేమించదు. ఆత్మయే శరీరాన్ని ధారణ చేస్తుంది. ఈ సమయంలోని ప్రేమ కూడా అశుద్ధమైనదే. దేవీ-దేవతల ప్రేమ అయితే చాలా శుద్ధముగా ఉంటుంది కదా . ప్రేమ వికారాల కొరకే ఉంటుందని మనుష్యులు భావిస్తారు. సత్యయుగములో ప్రేమ ఉంటుంది కానీ అక్కడ ఎటువంటి వికారాలు ఉండవు. తండ్రి పిల్లలైన మిమ్మల్ని 21 జన్మల కొరకు ఈ వికారాల నుండి రక్షిస్తారు. మీరు ఈ విషయాలను ఎవరికైనా కూర్చొని అర్థం చేయించినట్లయితే వారు విని ఎంతో సంతోషిస్తారు.

బాబా, సేవ జరుగడం లేదు అని మీరు అంటారు. కానీ, సేవా విధానాలనైతే తండ్రి ఎన్నో చెప్తారు. ఇప్పుడు దసరా వస్తోంది, దేవీల పూజ కూడా అన్ని వైపులా జరుగుతుంది. కావున అక్కడకు కూడా వెళ్ళి అర్థం చేయించాలి. తండ్రి పరిచయాన్ని ఇవ్వాలి. వారు పరమపిత పరమాత్మ నిరాకారుడైన తండ్రి. ఆత్మలమైన మనం కూడా మూలవతనములో ఉంటాము. వతనం అని ఇంటిని కూడా అంటారు. ఆత్మలమైన మన తండ్రి కూడా అక్కడ పరంధామంలో ఉంటారు. తండ్రి పిల్లలను పంపిస్తారు. ఇది కూడా డ్రామానుసారంగా ఆటోమేటిక్ గా నడుస్తూ ఉంటుంది. వారు కూడా వారి సమయమనుసారంగా రావలసి ఉంటుంది. తండ్రి ఒక్కరే, మిగిలినవారంతా ఆత్మలు. ఇది మనుష్య సృష్టి. ఇందులో దైవీ గుణాలు కలిగిన మనుష్యులైన లక్ష్మీ-నారాయణులు సత్యయుగములో ఉండేవారు. అంతేకానీ 8-10 భుజాలు కలిగిన మనుష్యులు ఎవ్వరూ ఉండరు. వీరు ఎక్కడి నుండి వచ్చారు? ఎక్కడైతే పూజ జరుగుతుందో

అక్కడకు మీరు వెళ్ళి ఏమీ తెలియనివారిలా - ఇది ఏమిటి? అని అడగాలి. రుద్ర యజ్ఞాలు కూడా ఎన్నో జరుగుతాయి. షావుకార్లు యజ్ఞాలు మొదలైనవాటిని ఎన్నో చేయిస్తూ ఉంటారు. మీరు ఎక్కడైనా రమించవచ్చు, మీరు రమతా యోగులు. ఎవరెవరు ఏయే దేశాలలో ఉంటారో వారు అక్కడ సేవను చేయవచ్చు. ఈ పూజింపబడేవారు ఎవరు? వీరు ఏమి చేసి వెళ్ళారు? వీరు ఎవరి సంతానము? ఈ విధంగా కూర్చొని అడగాలి. ఆ తర్వాత అర్థం చేయించాలి, ఎందుకంటే మీరు అందరి కళ్యాణమునూ చేయాలి, దయార్ద్ర హృదయులుగా అవ్వాలి. వారు అనవసరంగా ధనాన్ని వృథా చేస్తూ ఉంటారు.

పిల్లల కోసము సేవ అయితే ఎంతో ఉంది. ఇప్పుడు దసరా వస్తోంది, రావణుడిని ఎందుకు కాలుస్తారు, రావణ రాజ్యము ఎప్పటి నుండి ఎప్పటి వరకూ నడిచింది, ఆ తర్వాత విష్ణువు యొక్క రాజ్యం ఎంత సమయం నడిచింది? అన్నదాని గురించి అర్థం చేయించాలి. అది బ్రహ్మ యొక్క పగలు, ఇది బ్రహ్మ యొక్క రాత్రి. ప్రభుత్వం వద్దకు వెళ్ళి అర్థం చేయించాలి. తప్పకుండా ఇప్పుడు ఇది రావణ రాజ్యముగా ఉంది కదా. అది విష్ణు సాంప్రదాయము లేక దైవీ సాంప్రదాయము, ఇది అసురీ సాంప్రదాయము. పెద్ద-పెద్ద వారి వద్దకు వెళ్ళి అర్థం చేయించాలి. చిత్రాలను తీసుకువెళ్ళాలి. బాగా ప్రయత్నించాలి - బాబా పేరు ప్రఖ్యాతమయ్యే విధంగా బాణాలను వేయాలి. బెనారస్ లో సరస్వతి అనే టైటిల్స్ మొదలైనవి ఎన్నో గొప్ప-గొప్పవి లభిస్తాయి. వాస్తవానికి జగదాంబయే సరస్వతి. భారతవాసులందరూ జగదాంబను నమ్ముతారు, ఆమె జగత్తును రచించేవారు. మరి తప్పకుండా తండ్రి కూడా ఉంటారు. జగత్ పిత బ్రహ్మ మరియు జగదాంబ సరస్వతి అని అంటారు కదా. సరస్వతి కూడా బ్రహ్మకు పుత్రిక, ఆమె బ్రహ్మముఖవంశావళి. మరి బ్రహ్మను రచించేవారు ఎవరు? శివ పరమాత్మమాయ నమః అని గాయనం చేయబడుతుంది, బ్రహ్మ విషయంలో దేవతాయ నమః అని గాయనం చేయబడుతుంది, కావున దేవతల రచయిత ఆ శివ పరమాత్మ అయినట్లు, వారి నుండే వారసత్వం లభించి ఉంటుంది. కావున పిల్లలైన మీరు అర్థం చేయించేందుకు బయలుదేరాలి కదా. మంచి వివేకవంతులు ఎవరెవరు ఉన్నారో, వారు సేవ చేయాలి. తండ్రి అయితే వీధి-వీధిలోకి వెళ్ళరు. ఇది పిల్లల పని. సేవ చేయకపోతే సర్వీసబుల్ (సేవాధారులు) కాదు అని భావించడం జరుగుతుంది. కావున పదవి కూడా అటువంటిదే పొందుతారు. పిల్లలుగా అయితే అయ్యారు కానీ చదువుపైనే మొత్తమంతా ఆధారపడి ఉంది, ఎవరైతే ఎక్కువగా చదువుతారో వారు ఉన్నత పదవిని పొందుతారు. చదువుకున్నవారి ముందు చదువుకోనివారు సేవకులవుతారు. ఉన్నతమైన పదవిని పొందే పురుషార్థం చేయాలి. ఇది శివబాబా సమ్ముఖంగా అర్థం చేయిస్తున్నారు. శివబాబా మధుబన్ లో మురళీ వినిపిస్తూ ఉండవచ్చు అని బయట ఉండే పిల్లలు కూడా భావిస్తారు. మురళి రాకపోతే పిల్లలు హైరానా పడతారు, శివబాబా మురళి ఎందుకు రాలేదు? అని ఆలోచిస్తారు. ఎందుకంటే శివబాబా మురళీ ద్వారానే మన జన్మ వజ్రతుల్యముగా అయ్యేది ఉంది. మురళీనైతే రోజు వినాలి. ఒక 7 రోజుల మురళీ ఎవరి వద్దకైనా వెళ్ళినట్లయితే, వారు కూర్చొని అవి చదివినట్లయితే వారికెంత సంతోషం లభిస్తుంది. తప్పకుండా చదవాలి. చేతులు లేనివారైనా, కాళ్ళు లేనివారైనా, మూగవారైనా కూడా మురళీని చదవగలరు. ఎటువంటి జ్వరములోనైనా, అనారోగ్యములోనైనా మురళీని తప్పకుండా చదవాలి.

మీరు కేవలం - మీకు ఇద్దరు తండ్రులు ఉన్నారు అని మాత్రమే చెప్పండి, అప్పుడు ఎవరైతే వారసత్వం తీసుకునేది ఉందో వారు అదే సమయంలో ఆ రెండు పదాల ద్వారా కూడా అర్థం చేసుకుంటారు. ఈ జ్ఞానమే అంతటి సహజమైనది. తండ్రిని స్మృతి చేయడం ద్వారా మొత్తం చక్రమంతా బుద్ధిలోకి వచ్చేస్తుంది. ఎంతగా బుద్ధిలో చక్రాన్ని తిప్పుతారో, అంతగా చక్రవర్తిగా అవుతారు. తండ్రి అంటారు, ఎవరైతే నా భక్తులో లేక లక్ష్మీ-నారాయణులు మొదలైనవారిని నమ్మేవారో, వారికి ఇలా అర్థం చేయించండి - మీరే దేవీ-దేవతలుగా ఉండేవారు, 84 జన్మల చక్రములో తిరిగారు, ఇప్పుడు మళ్ళీ దేవతలుగా అవ్వండి. ఈ బాబా కూడా లక్ష్మీ-నారాయణుల భక్తునిగా ఉండేవారు కదా. పూజారి నుండి మళ్ళీ పూజ్యునిగా అవుతారు. లక్ష్మీ-నారాయణులు పూజ్యులు కదా. మీరు లక్ష్మీ-నారాయణుల మందిరంలోకి వెళ్ళినప్పుడు ఇలా అంటారు - నిన్న వీరిని పూజించేవారము, ఈ రోజు మేము ఈ విధంగా తయారవుతున్నాము. అర్థం చేయించడమైతే చాలా సహజము. పిల్లలైన మీరు దయార్ద్ర హృదయులుగా అవ్వాలి. ఎవరికైనా సేవ చేసే అభిరుచి ఉంటే వారు - మాకు కూర్చొని అర్థం చేయించండి అని నేర్పించే బ్రాహ్మణిని పట్టుకుంటారు. మీరు శివబాబా భండారీ నుండి తింటారు కావున శివబాబా సేవను చేయాల్సి ఉంటుంది కదా. అందరూ శివబాబా భండారీలో వేస్తారు. మేము శివబాబా భండారీ నుండి తింటున్నాము అని భావిస్తారు. కావున మనసా, వాచా, కర్మణా సేవ చేయాలి. ఇక్కడ మీకు ఎంత ఆనందం కలుగుతుంది! ఆ ఆనందం మీకు ఇంట్లో కలుగదు. మనసా సేవను కూడా చేయాలి, స్మృతి చేయాలి. పవిత్రముగా అవ్వాలి. శంఖ ధ్వని కూడా చేయాలి. కర్మణా ద్వారా ఏదో ఒక యజ్ఞ సేవను చేయాలి. ప్రారంభంలో

మమ్మా-బాబాలు కూడా పాత్రలు శుభ్రం చేసేవారు. పేడతో పిడకలు తయారుచేసేవారు. దేహాభిమానాన్ని తొలగించేందుకు అన్నీ చేసేవారు. కానీ ఇప్పుడు అనేకులలో రోజురోజుకు దేహాభిమానం పెరుగుతూ ఉంటుంది. యజ్ఞము నుండి తింటారు కావున సేవను కూడా చేయాలి. తండ్రిని స్మృతి చేయడం ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. సర్వవ్యాపి అని అనడం వలన వికర్మలు ఎలా వినాశనమవుతాయి? సర్వవ్యాపి అని అనడం ద్వారా బుద్ధి యోగము లగ్నమవ్వదు. కావున ఈ సేవను అందరి కొరకు చేయాలి, దానమివ్వాలి. ఆ సేవను చేయలేకపోతే స్థూల సేవను చేయండి. అది కూడా చేయలేకపోతే ధన సేవను చేయండి. అప్పుడు అది కూడా సేవ అవుతుంది. బీజము నాటినట్లయితే దాని ఫలము వెలువడుతుంది. ఇక్కడ పిడికెడు బియ్యం ఇవ్వడం ద్వారా మహళ్ళు లభిస్తాయి. బీజాన్ని నాటండి అని ఎవరికీ చెప్పకూడదు. భాగ్యములో లేకపోతే ఇక బుద్ధిలోకి ఎప్పటికీ రానే రాదు. షావుకార్లు అయితే ఐదు లక్షల ఇన్స్యూరెన్స్ ను కూడా చేసుకుంటారు. పేదవారైతే ఐదు వందల ఇన్స్యూరెన్స్ ను చేసుకుంటారు. కానీ ఇక్కడైతే పేదవారు అందరికన్నా ఎక్కువగా ఇన్స్యూర్ చేసుకుంటారు. పేదవారి పిడికెడు బియ్యము కూడా షావుకారుల ధనముతో సమానమైపోతుంది. మమ్మాను చూడండి, వారు ఏమి ఇన్స్యూర్ చేసుకున్నారు? తనువు-మనస్సు ద్వారా ఎంత సేవను చేసారు. చాలా ధనాన్ని ఇచ్చేవారికి కూడా వారికి లభించినంత పదవి లభించదు.

మీరు నరుని నుండి నారాయణునిగా అయ్యేవారు. ఈ జ్ఞానము స్వరాజ్య యోగము. మేము మమ్మా, బాబాను అనుసరిస్తున్నామా అన్నది ప్రతి ఒక్కరి బుద్ధి అర్థం చేసుకోగలదు. పురుషార్థం చేయాలి కదా. ఈ జ్ఞాన సాగరుడైతే వీధులలోకి వెళ్ళరు. అలాగే బాబా పబ్లిక్ లో భాషణ చేయలేరు. తండ్రి అంటారు, నేను పిల్లల ఎదురుగా కూర్చొని భాషణ ఇస్తాను. నేను అందరికీ తండ్రిని. మీరు మాతలు మరియు కుమారీలు. మీరు వెళ్ళి భాషణ చేయాలి. ఎంతైనా మీరు బి.కె.లు. ఇప్పుడు జగదాంబ పేరు మీద ఎంత పెద్ద మేళా జరుగుతుంది. ఆమె ఏదో సేవను చేసే వెళ్ళి ఉంటారు కదా. మీరు అది తెలియజేయవచ్చు, అక్కడ చాలా సేవ చేయవచ్చు. సేవాధారులైన పిల్లలు తమకు తాముగానే సేవ చేస్తూ ఉంటారు. ఎవరైతే తమకు తాముగా చేస్తారో వారు దేవతలు... ఉదయాన్నే వెళ్ళండి, రాత్రికి తిరిగి రండి. సేవ చేసే ధైర్యము ఉండాలి. చాలా మంచి-మంచి పిల్లలు ఉన్నారు. కాని ఏదో ఒక బంధనంలో ఉన్నారు. రుద్ర జ్ఞాన యజ్ఞంలో అబలలపై అనేక రకాల విఘ్నాలు కలుగుతాయి. మీరు ప్రాక్టికల్ గా చూస్తున్నారు. కావున తండ్రి నుండి ఒకవేళ వారసత్వం తీసుకోవాలనుకుంటే సేవలో తత్పరులై ఉండాలి. శ్రీమతంపై నడవండి. అయితే, లౌకిక తల్లిదండ్రులు ఉంటే వారి సేవను కూడా చేయాలి. దానితోపాటు ఈ సేవను కూడా చేయాలి. బొంబాయిలో కూడా అంబ మందిరానికి ఎంతోమంది వెళ్తారు. మీరు అక్కడికి కూడా వెళ్ళి సేవ చేయవచ్చు. ఇలా ఎవరైతే సేవ చేస్తారో, వారికి ప్రభుత్వం కూడా శరీర నిర్వహణ కొరకు సహకరించేందుకు సిద్ధంగా ఉంది. ఒకవేళ ఏమీ అర్థం చేసుకోలేనివారిగా ఉన్నా, కష్టపడండి, ఎవరో ఒకరు వెలువడుతారు. సర్జన్లు ఎంతోమంది కావాలి. మీరు అంధులకు చేతికర్ర వంటివారు. పిల్లలైన మీ కోసమైతే ఎంతో సేవ ఉంది. మీకు ఎవరి నుండీ డబ్బు మొదలైనవి తీసుకునే కోరిక లేదు. మీరైతే దయార్ద్ర హృదయులుగా అవ్వాలి. తండ్రి దయార్ద్ర హృదయుడు, పిల్లలు కూడా దయార్ద్ర హృదయులే. ఎవరైతే అనేకులకు మార్గాన్ని చూపుతారో వారు పదవిని కూడా ఉన్నతమైనది పొందుతారు. వినేవారు ఎంతోమంది ఉంటారు కదా. ఇక్కడి నుండి వెళ్ళగానే మళ్ళీ మర్చిపోతారు. నంబరువారుగా ధారణ చేస్తారు, ఇందులో చాలా బాగా కష్టపడాలి. 21 జన్మల రాజ్యభాగ్యము లభిస్తుంది. ఇదేమైనా తక్కువ విషయమా. గవర్నమెంటు కూడా నిదురపోవడం ద్రోహమే అని అంటుంది. నిద్రను జయించేవారిగా అవ్వండి అని తండ్రి కూడా అంటారు. రాత్రివేళ కూడా సంపాదన చేసుకోండి.

ఎవరైనా శరీరాన్ని వదిలితే డ్రామాలో వారి పాత్రయే అంత ఉంది అని భావిస్తారు. అనన్యులైన పిల్లలెవరైతే ఉంటారో వారు వస్తారు. కొందరు ఎంతగానో అశ్రువులు కారుస్తారు, పశ్చాత్తాపపడతారు - మేము సేవ చేయలేదు, మేము తండ్రి చెప్పిన మాటను వినలేదు... ఇలా-ఇలా రకరకాలవారు ఉంటారు. బాబా సాక్షాత్కారం చేయిస్తారు - మీరు సేవ చేసి మీ సమానంగా తయారుచేయండి అని మీకు ఎంతగా చెప్పాను, అయినా మీరు ఏమీ చేయలేదు, మళ్ళీ ఏడుస్తారు. ధర్మరాజు ఎదురుగా కూడా ఏడుస్తారు, దెబ్బలు తింటారు. పరీక్ష పూర్తి అయ్యింది, రిజల్టు వెలువడింది, అప్పుడు ఇక ఏడ్చి ఏమన్నా లాభముంటుందా?

ఇప్పుడు ప్రియతముడు ప్రేయసులను తీసుకువెళ్ళేందుకు వచ్చారు. మీరు రండి, మీరు వస్తే నేను మిమ్మల్ని విశ్వానికి మహారాణిగా తయారుచేస్తాను. ఎవరైతే పురుషార్థం చేస్తారో, వారు అవుతారు. తారలు కూడా నంబరువారుగా ఉంటాయి. కొన్ని అయితే చాలా మెరుస్తూ ఉంటాయి. మీరు పురుషార్థం చేస్తూ ఉన్నారు. పైన మీ యొక్క పాత రిజల్ట్

స్మృతిచిహ్నాలు ఉన్నాయి. ఇప్పుడు గ్రహణం పడుతుంది కదా. నడుస్తూ-నడుస్తూ గ్రహచారం కూర్చుంటుంది, అప్పుడు తుఫానుల నుండి బయటపడలేరు. గ్రహణం పట్టగానే మరణిస్తారు. గ్రహణం ఎంతోమందికి పడుతుంది. గ్రహచారము మాతా-పితలను కూడా మరపింపజేస్తుంది. పరిపూర్ణులుగానైతే ఎవ్వరూ అవ్వలేదు. మాయ కూడా శక్తివంతులతో శక్తివంతంగా అయి పోరాడుతుంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. రమించే యోగులుగా అయి సేవ చేయాలి. మనసా, వాచా, కర్మణా ఏదో ఒక సేవలో బిజీగా తప్పకుండా ఉండాలి.

2. రాత్రివేళ మేల్కొని సంపాదన చేసుకోవాలి. నిద్రను జయించేవారిగా అవ్వాలి. మురళిని ఎట్టి పరిస్థితిలోనూ తప్పకుండా చదవాలి.

వరదానము:- అల్పకాలిక సంస్కారాలను అనాది సంస్కారాల ద్వారా పరివర్తన చేసుకునే వరదానీ, మహాదానీ భవ

అల్పకాలిక సంస్కారాలు అనేవి వద్దనుకున్నా సరే మాటలు మరియు కర్మలను చేయిస్తూ ఉంటాయి, అందుకే - నా భావము అలా లేదు, నా లక్ష్యము అలా లేదు, కానీ అలా జరిగిపోయింది అని అంటారు. చాలామంది ఏమంటారంటే - మేము క్రోధము చేయలేదు కానీ నా మాట్లాడే సంస్కారమే అలా ఉంది... కావున ఈ అల్పకాలిక సంస్కారాలు కూడా నిస్సహాయులుగా చేసేస్తాయి. ఇప్పుడు ఈ సంస్కారాలను అనాది సంస్కారాలతో పరివర్తన చేయండి. ఆత్మ యొక్క అనాది వాస్తవిక సంస్కారాలు - సదా సంపన్నముగా, సదా వరదానీగా మరియు మహాదానీగా ఉండడము.

స్లోగన్:- పరిస్థితి రూపీ పర్వతాన్ని ఎగిరే కళ యొక్క పురుషార్థం ద్వారా దాటివేయడమే ఎగిరే యోగీగా అవ్వడము.